# అద్దెకొంప ★

రచన:

చిల్లర భావనారాయణరావు

(బడిపంతులు రామారావు, నెలరోజుల్నాడు ఊరికిపోయి ఆనాడే బండిదిగివస్తాడు. తలుపు వేసివుంటే భార్యనిపిలుస్తాడు తలుపు తట్టి)

రామా ఏయ్ (తలుపు చప్పుడి) ఏయ్ నిన్నే తలుపుతలుపు మాట్లాడవేం? చెముడొచ్చిందాఏం ఖర్మం

(లోపల్నుండి సన్నగా దూరదూరంగా కిలకిలా నవ్వుతున్న ఆడగొంతుక వినపడుతుంది)

రామా. ఏమిటా నవ్వులు? వచ్చాను తలుపు తెరవమని నిన్నుకాదూ పిలిచేదే?

(మళ్లీ పూర్వంకన్నా కొద్దిగా స్పష్టంగ నవ్విన ఆడగొంతుక ధ్వని ఆతరువాత వెంటనే మొగగొంతుక నవ్వినధ్వని)

రామా (కొద్దిగా ఖంగారు సూచించేగొంతుతో) అరె! ఎవరా నవ్వుతున్నది? అయింది అనుమానం రూఢయింది! ఇంకేం? నెలరోజులు వూళ్లో లేకపోతే ఎవడా వెధవ? (కోపంగా) వాణ్ణినిన్ను యివాళ పాతిపెటకపోతే చూడు,

(మళ్లీ లోపల్నుండీ నవ్వుతున్న శబ్ధం వినపడుతుంది)

రామా ఈనవ్వులు నమిలేస్తున్నయ్ నాగుండెని (దడగా అర్థోక్తిలో) రామురా ఇహెట్లా ఖర్మం! ...ఈ సంబంధం ముత్తరామూ ఇష్టంలేదు నాకానాడు. పెద్దవాళ్ళం పెద్దవాళ్ళం అని ఒకళ్ళనొకళ్ళు చూసుకోనియ్యకుండా కూడా నాకుత్తుకకు గట్టాడు. దీన్ని మానాన్న .. ఇశ్! ... కానీయ్ ఈ గడపలోనే కూచుంటా ఆవెధవ బైటికి పోవటానికి మరోదారికూడా లేదులే. తలుపుతెరవగానే నరసింహమూర్తి హిరణ్యకసిపుణ్ణి చేసినట్లూ (పళ్లు కొరుకుతాడు)

(లోపల్నుండి మాటలు సన్నగా వినబడుతయ్యి)

స్త్రీకంఠం. అబ్బా! ఏమంతపని.... వెళ్లరుగాని తరువాత!

రామా. (రుద్ధకంఠంతో) ఇంతకూ నన్ను ప్రతిష్టపాలు చేయడానికి దాపురించావీ కొంపకి.... అసలు నాబుద్ధి గడ్డితిన్నదిగాని నిన్ననేంలాభం? మొదటిపెళ్ళాంచస్తే ముండమోసిన వాణ్ణి ఊరుకోక ...

అయినా భూచక్రంలో ఎంతమంది లేరూ? నామొహానే పొద్దుపొడిచిందా నాపాపఫలితంగ దాపురించావు కాని ...కాని ఇవ్వాళ మీయిద్దరి ప్రాణాలుతీసి ఇహనిశ్చింతగ జైల్లో పడివుంటా ఇహ నాజన్మ అది

(లోపలనుండి డబుల్‌రీల్ హార్మోనియం సృతితో మేళవించి ఓస్త్రీకంఠం యీక్రిందిపాట పాడుతున్న ధ్వని.

పాట

రావోయి నాప్రేమనారాసి!
రావోయి యేలుకోనీదాసి!
నీకోసమేకనుల నీలాలుకారేను
నీప్రేమకై మనసు వేసారిపోయేను
నాప్రణయదోలికా నన్నేలునాయక
నీమధురదరహాస వీక్షణానా
ఓలలాడించ నాప్రేమతోనా!!

రామ : గడచిన యేడాదినుంచి పాడమన్నా ఓపాటపాడిందా! పాటబాగుండాలని కామాల గొంతుసన్నగాపెట్టి బైటవినేవాళ్ళకి తననితెలీకుండా నీవెకిలి వేషాలూనువ్వూ. ఏనాడో అనుమానించా ఛీ ఛీ గంభీరంగా) నేనేం మగపురుగునికానా. నాకళ్లెదుట, నాచెవులకి వినబడుతుండగా నాయింట్లో.... (పిలుస్తాడు గట్టిగా) తలుపు తలుపు తీయ్

(ఆదారినేపోతున్న మాధవశర్మ ఆశ్చర్యంగా)

మాధవ ఏమండి రామారావుగారు మీ ఇల్లి దేనా ఏం?

రామ : (శాంతంగా ఓహో మాధవశర్మగారా మరేనండి ఊరినుంచీ ఇప్పుడే వచ్చాను ఇంట్లో వినపడలేదుగా మాట.

మాధవ వెధవప్రయాణం బడలిక ఇల్లు చేరుకోగానే ఒకకేఖంగారు చితచితగా ఉంటుంది

రామ · అయితేవిశేషాలేమిటండీ శర్మగారూ

మాధవ ఏమున్నయ్ విశేషాలు. విశేషాలకేంగాని యీయేడన్నా మావాడు ప్యాసవుతాట్టండి

రామ (సాలోచనగా యెట్లా చెప్పగలం శర్మగారూ?

మాధవ. ఏం? అనుమా స్తున్నారు? నాసంగతి మీకుతెలుసుకదా మీబుఇందీర్చుకోనాండి

రామ · అబ్బే ఆవిషయంగాదు సరేమీరేమీ మీవాడి పరీక్షకోసం ఆదుర్దాపడకండి పాపం వెళ్ళిరాండి . పనిమీద వెళ్ళుతున్నట్టుంది

మాధవ సరేవస్తా .. సెలవు.

రామ. పాడుపీనుగ వద లిపోయాడు. ఆయితే

(ఇంతలో పూలసాయిబు ప్రవేశం)

సాయిబు మల్లె ఫూల్.... మల్లె ఫూలూ హమ్మగార్ ఉంది క్యా షార్?

(కసురుతూ చిరాకుగా)

రామా : అయ్యగార్ని నేను కళ్ళకి కనబడుతుంటే అమ్మగారెందుకూ నీకు.

సాయిబు హమ్మగార్ ఫూల్ పెట్కుంటుందిగాండి షార్ మీరు ఫూల్ పెట్కోరుగాండి అందుకని.

రామా . చాల్లే పూలక్కర్లేదు వెళ్లిపో .

సాయిబు గుస్సాదేనికి సార్ .. హమ్మగార్ నాల్గణాలు ఇవ్వాలండి మరి

రామా . పైగా ఈపాపంకూడా! . ఇదా నాలుగణాలు.... వెళ్లు .

సాయిబు వాకిట కూ కు ండా రే ం సార్ కోపంగా?

రామా (కోపంగా) పొమ్మని నీకుకాదూ చెప్పేది.... వెధవ! వెళ్లాడు వదలి .. పూలవాడికి కూడాచవుకే అయిపోయినా . ఇంతకూ ఆలోపల ఉన్న గాడిద ఎవడయివుంటాడు? . ఇదీ సంగతి . ఆ శర్మగారి కొడుకు కిష్టిగాడే అయుంటాడు లోపలవున్న మనిషి అసలు ఆ వెధవని ట్యూషన్లకి ఇంటికిరమ్మంటం నాదీ పొరపాటు. నేనున్న సమయ ముంటుంది లేని సమయ ముంటుంది గాడెద్దులల్లే బలిసిన వెధవల్ని ఇళ్ళకి రమ్మంటం అప్పుడప్పుడూ నాతోబాటు గారె ముక్క అందిపుచ్చుకోవటం . ఇదంతా (తలుపు తీస్తున్నధ్వని) అదిగో తీస్తున్నది. తలుపు తీయగానే వాడిమీద (కొద్దిగా దడగా గొంతుసవరించుకునే ధ్వనితో) శ్రీరామ శ్రీరామ శ్రీరామ యదాయదాహి ధర్మస్యగ్లా నిర్భవతి భారత క్రిష్ణక్రిష్ణ .

(తలుపు తెరచుకోని లోపల్నుండి ఓముసలిది బయటికువచ్చి)

ముసలిది అయ్యో! పా ద యి ం దా న్ని ఇదేంటండీ అబ్బాయిగారూ . వాకిట్లో వున్నారేం లోపలికి రాండి? ఒసేవ్ మాణిక్యాం... వస్తుంది రాండి. లోపలికి రాండబ్బాయి గారూ

రామా : (గాభరాగా) ఎవరిది? .. నే నెవర్ని ంటికొచ్చాను? · (ముసల్దానితో గద్దిస్తూ) ఎవరు నువ్వు ....ఎట్లా వొచ్చావునాయింటికి.... యా బై

యేళ్ళ ముండాకొడుకుని పట్టుకొని ఆ బ్బాయి గారంటావ్...పీక నొక్కేస్తా ఊ!

మున (శోకాలు పెడుతూ) ఓమ్మో ఓరబాబోయ్.. ఓసి మాణిక్యావో, రాండేవ్ రాండేవ్

(అందరూ గుమిగూడి గాభరాగా ఏమిటేమిటి అంటూ గల్లంతు చేస్తారు)

మాణి. ఏంటే అమ్మా. ఏంటి?... ఎవరీయన గడవలో

మున పిలవండర్రా పోలీసుల్ని పిలవండి .. అల్లుడుగారేరే? మాణిక్యాం,

అల్లుడు ఏంటండీ అత్తయ్యగారూ .

మున ఇదిగో(దడగా)చూశావూ ఈయన ఎవరో మీదిమీదికివస్తూ పీక నొక్కేస్తానంటు న్నాడు ఇల్లు తందిట (పెద్దగా ఏడుపుగొంతుతో పిలవబంపవే అమ్మా ఇల్లుగల ఆసామీని వెంకట్రత్నంని రమ్మనీ

అల్లుడు. ఎవరయ్యా నువ్వు? . ఏంటి నీ సంగతి ..

రామా ఎవరు గివరూ అన్నావా పళ్లూడదంతా నేనీ యింటి యజమానిని ఇల్లునాది.

అల్లుడు పళ్ళూడదంతే యెవరూ ఊరుకోరు . పోలీసుల్ని పిలవబంపాముతెలుసా ఈ ఇల్లు నాదీకాదు నీదీకాదు మా అత్తయ్యగారిది జాగ్రత్త!

మాణి ఉండండి . ఆగండి ఏముంది ఈ ఇంట్లో ఇది వరకు ఉన్నవాళ్లు మీకు మీచుట్టాలా?

రామా ఇదివరకూ అంటావు! వాళ్లెక్కడున్నారేంటి? మీరెవరు?

మాణి (చిలిపిగా నవ్వుతూ) కనపట్టంలేదటయ్యా? ఇదివరకున్నవాళ్లు ఎవరో స్కూలు మేష్టరట పదిహేను రోజులక్రితం ఇల్లు ఖాళీచేసి ఆ పైబజారుకు వెళ్ళారు

మున. ఏమిటి సోద్దెం?

మాణి. (నవ్వుతు) తమరెక్కడనుంచీ రావటము?

రామా. (చిరాకు కోపం చూపిస్తూ) యీ యింట్లో నేనూ నా భార్యా నా బావమరదీ ఉండేవాళ్లం నెల రోజుల్నాడు ఊరికెళ్లి ఇప్పుడొస్తే ఇదీ ఫలితం.

మాణి ఒహ్ సంగతంతే అమ్మా ...పాపం వీళ్లవాళ్లు ఈ ఇల్లుఖాళీచేసిన వివరం వీరికి తెలీదు దీపాలుకూడా ముట్టిచ్చే వేళయింది ఇప్పుడు ఇల్లు వెతుక్కుంటూ యెంతదూరం పోవాలో (చిన్నగానవ్వి) పాపం బావగార్ని లోపలికి రమ్మనవే అమ్మా .

మున పాపయిందాన్ని! ఊరకే గల్లంతు చేస్తినే ఎరక్క అయిందానికి మనస్సులోఏమీ పెట్టుకోనక్కర్లేదు, రాండబ్బాయిగారు లోపలికి రాండి అభ్యంతరం యేమీ పెట్టుకోవద్దు దేవదాసీలమని చిన్నచూపేగాని సభలలో పై అనిపించుకున్న సాంప్రదాయంమాది

రామా ఏడిసినట్లే వుంది (తనలో)పైగా పూల సాయిబుకు పావలా ఇస్తినే

(ప్రవేశం వెంకటరత్నం)

వెంకట (బొంగురు గొంతుతో) దణ్ణమండీ పంతులుగారూ ఎప్పుడొచ్చారూ?

రామా ఏమిటది వెంకటరత్నం... మావాళ్ళెందుకు ఖాళీ చేశారీఇల్లు ఏమిటీగొడవంతా——

వెంకట ఆగవయ్యా పంతులూ ఆగు .. ఎందుకట్లా ఖంగారుపడతా ఈ కరువుకాలాన్ని బట్టి అల్లద్దె పదిహేనునుంచి ఇరవై చేశా మరి మాటా ఏమన్నా జరగాలంటావా? దానికి మీ బావమరిది సాంబయ్యా వప్పుకోక మరోఇల్లు చూసుకోని ఈయిల్లు ఖాళీ చేశాడు. కాని యీ యింటివసతి మరొహ ఇంటికి దేనికొస్తుంది? .. అయినా వారంరోజులాయె ఇలుమార్చి మాట మాత్రం ఓ ఉత్తరంముక్క వ్రాయలా నీకు మీ సాంబయ్యా! అదేంటీ మనిసి మాట్లాడుతుంటేనే అట్లా కోపంగా వెళ్ళిపోతావేం? భలే మనిసివే!

(అంతా నవ్వుతారు పెద్దగా)